ఎమ్మెల్సీ కవితను కలిసిన వనపర్తి జిల్లా జాగృతి నాయకులు

ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి నేతలు

మదనాపురం, డిసెంబర్ 9 : తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం వనపర్తి జిల్లా జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు దాసరి విజయ్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు జాగృతి తరపున పోరాటం చేస్తూనే ఉంటామని ప్రకటించారు. ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో మాలతి, అరవింద్, రవి, అమీర్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష

దీక్షలో పాల్గొన్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

గద్వాలటౌన్, డిసెంబర్ 9 : సమాన పనికి సమానం వేతనం చెల్లించాలని ఎస్టీయూ నాయకులు చెన్నకేశవులు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్మృతి వనం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన దీక్ష కొనసాగుతుంది. సోమవారం నాటికి వారు చేపట్టిన దీక్ష మూడో రోజుకు చేరుకున్నది. దీక్షకు ఎస్టీయూ, భాషా పండిత సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఎల్ఎ షోల్ హెచ్ఎం అసోసియేషన్ అయిజ, నడిగడ్డ సోషల్ ఫోరం నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు స్వామి రెడ్డి, గణేశ్, లక్ష్మీనారాయణ, మోహన్, ప్రతాప్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఉసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 9 : సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయ వైధ సమస్యలను పరిష్కరించాలని ఎంఈవోలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ దీక్షలకు వివిధ మండలాల ఎంఈవోలు జయశంకర్, నర్సింహ, విష్ణు, హనుమంతునాయక్ మద్దతు తెలిపారు. అదేవిధంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బొద్దారెడ్డి పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి వహీద్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది

రవిసాగర్‌ను అభినందిస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, డిసెంబర్ 9 : పదోన్నతి ద్వారా బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడం ద్వారా పోలీసుశాఖ గౌరవం పెరిగేలా పనిచేయాలని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. వనపర్తి జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో క్లాస్ టీం ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె.రవిసాగర్ ఎస్సైగా పదోన్నతి పొందడంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీసీఆర్ డీఎస్పీ ఉమామహేశ్వర రావు, సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవిపాల్ తదితరులు ఉన్నారు.

నాలాను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ప్రహరీ పక్కన అక్రమంగా నాలా ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు తొలగించాలని బీఆర్ఎస్ నాయకుడు కుర్వ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ పక్కన నాలా నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నడిగడ్డ రైతులకు బాసటగా నిలిచిందని, మార్కెట్‌లో రైతులు తమ పంట కొనుగోలు చేసుకొనేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మార్కెట్‌కు ఉత్తరం వైపు చింతలపేటకు వెళ్లే దారిలో దుకాణాలకు వెనుక వైపు ఉన్న వ్యవసాయ మార్కెట్ ప్రహరీ కూల్చి అక్రమంగా నాలాలను కొంత మంది ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించే కుట్రజరుగుతుంది. సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని అడ్డుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

13న జాబ్ మేళా

గద్వాలటౌన్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 13న జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. గద్వాలలో ఐటీఐ పాసై 18 నుంచి 29 ఏండ్ల వయస్సు వారు అర్హులని పేర్కొన్నారు. 13న ఉదయం 10 గంటలలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్
సవరణ
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, 08-12-2024 (ఆదివారం) నాడు ప్రచురితమైన బంగారు ఆభరణముల వేలం తేదికి సంబంధించిన తేది: 22-12-2024 బదులుగా తేది: 27-12-2024 గా గమనించగలరు.
తేది:09-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SIRAJ UNNISA W/o LATE ABDUL NABI, Age 82 years, Occ: House wife, shall hence forth be known as SIRAJ NABI W/o ABDUL NABI, H.No. 2-73, Station Road, Kotha kota town(M), Wanaparthy Dist. Purpose of correction of Passport. Cell: 9440416680

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

తెలంగాణ ప్రజలను అవమానించడమే..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్
- తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంపై బీఆర్ఎస్ నేతల నిరసన
- పలు చోట్ల విగ్రహాలకు క్షీరాభిషేకాలు

పెబ్బేరులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గద్వాల, డిసెంబర్ 9 : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడమంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కుర్వ విజయ్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన మాజీ జెడ్పీటీసీ శ్యామల, రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, విద్యార్థివిభాగ నాయకుడు కురువ పల్లయ్యతో కలిసి క్షీరాభిషేకం షేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మొండి వైఖరిని విడనాడాలని చెప్పారు. తెలంగాణ అంటనే బతుకమ్మ గుర్తుకు వస్తుందని అలాంటి బతుకమ్మ ఆనవాళ్లు తొలగించడం అన్యాయమన్నారు. 2007లో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని ఆనాడు తెలంగాణ కవులు, కళాకారులు, విద్యావంతులు ఉద్యమకారులు ఎన్నో చర్చలు జరిపి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారని అలాంటి తెలంగాణ తల్లి విగ్రహాలు తెలంగాణలోని కొన్ని వేల గ్రామాల్లో ఉన్నాయని చెప్పారు. సహజంగా ఎవరికైనా ఒకే తల్లి ఉంటుందని కానీ రేవంత్‌రెడ్డికి మాత్రం తెలంగాణకు ఇద్దరు తల్లులు ఉన్నట్లు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు .గతంలో రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు ఇదే సోనియాగాంధీని బలిదేవత అన్నారని ఇప్పుడు అదే సోనియాగాంధీని దేవత అంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో బాసు శ్యామల, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పల్లయ్య, మక్బూల్, బీచుపల్లి, శ్రీకాంత్ ,శ్రీరాములు, మత్తాలి, శేఖర్ పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, డిసెంబర్ 9 : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేసినందుకు నిరసనగా సోమవారం పెబ్బేరులో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలోని తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు రాములు, వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రె స్వామి, శ్రీరంగాపురం సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథనాయుడు, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, సుమతి, పార్వతి, గోపిబాబు, నాయకులు శంకర్‌నాయుడు, విశ్వరూపం, సుదర్శన్‌రెడ్డి, గౌడానాయక్, పృథ్వీరాజు, రాజశేఖర్, రమేశ్, వీవీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి, డిసెంబర్ 9 : తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా నిండైన తెలంగాణ తల్లి రూపాన్నే తమ మదిలో పెట్టుకున్నారని, ప్రపంచంలో పూలను దేవతగా పూజించే సంస్కృతి మన తెలంగాణలోనే ఉందని, అలాంటి బతుకమ్మను కూడా తెలంగాణ తల్లి నుంచి వేరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఏదైనా మారుస్తారు కానీ తల్లిని మార్చడం ఏంటని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, నాయకులు సేనాపతి, జంగం రమేశ్, దయాకర్, జగన్ మోహన్‌రెడ్డి, శివారెడ్డి, సురేశ్, కురుమూర్తి, పురుషోత్తంరెడ్డి, రాములు, సత్యం, వెంకటన్న, ఆంజనేయుల, మొగులయ్య, కొత్త ఆంజనేయులు, విష్ణు, రాజు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లా ఘణపురం, డిసెంబర్ 9 : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కృష్ణనాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొడుగు సత్యం, గోపాల్, ప్రతాప్, శంకర్, మన్నెం, చెన్నయ్య, భూమయ్య, రాములు, రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవల్లిలో..

రేవల్లి, డిసెంబర్ 9 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు, మాజీ ఎంపీపీ సేనాపతి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

గద్వాలలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పెద్దమందడిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ప్రశ్నిస్తే గొంతు నొక్కుతారా..?

- బిల్లులు విడుదల చేయకుండా అరెస్టులా ?
- ప్రభుత్వంపై మండిపడిన మాజీ సర్పంచులు

మాజీ సర్పంచులను అరెస్టు చేసిన ఉండవెల్లి పోలీసులు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని మాజీ సర్పంచుల అధ్యక్షుడు సురవరం శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్పంచులు పనులు చేసిన పెండింగ్ బిల్లులు విషయమై అసెంబ్లీ ఎదుట ధర్నా చేసేందుకు వెళ్తుండగా ఉండవెల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు మాత్రమే మాజీ సర్పంచులను అరెస్టులు గుర్తుకువస్తాయా మిగతా సమయాల్లో మా పెండింగ్ బిల్లుల గురించి గుర్తుకు రాదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎదుట ప్రశ్నించేందుకు వెళ్తుంటే అరెస్టులు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తల తాకట్టు పెట్టి గ్రామాలు అభివృద్ధి కోసం పనులు చేశామని కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదన్నారు. తెలంగాణ గ్రామ సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు మొత్తం విడుదల చేయాలని కోరారు.

అరెస్టు అప్రజాస్వామికం

పాన్‌గల్, డిసెంబర్ 9 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సోమవారం మాజీ సర్పంచులు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పోలీసులు మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుతో వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాల్పడిన సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమని, బిల్లులు అడిగేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేస్త్రీ రాములు, నాగేశ్, బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్

గట్టు, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్‌లు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతును పోలీసులు జిల్లా కేంద్రం గద్వాలలో హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిధంగా గట్టులో బీఆర్ఎస్ నేతలు రాము నాయుడు, వెంకటేశ్‌ను కూడా హౌస్ అరెస్ట్ చేశారు.

గట్టులో బాసు హనుమంతు హౌస్ అరెస్టు

నేడు చింతలముని పల్లకీ సేవ

గట్టు, డిసెంబర్ 9 : మండలంలోని చాగదోణలో వెలసిన మహిమాన్విత తడిగా భావించే నల్లారెడ్డి చింతలముని స్వామి పల్లకీ సేవను 10వ తేదీ మంగళూరం చేపట్టనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను దేవాలయ ధర్మకర్త నాగరాజు(అభిలాష్), నిర్వాహకులు రమేశ్ గౌడ్, పురుషోత్తంగౌడ్, గ్రామపెద్దలు పూర్తిచేశారు. 10వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటలకు నిర్వహించే అభిషేకం తో పూజలు ప్రారంభం కానున్నాయి. కాగా పల్లకీ సేవకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు రానున్నారు. కాగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేశారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

వనపర్తి టౌన్, డిసెంబర్ 9 : వనపర్తి జిల్లా కేంద్రంలోని గాయత్రి వృత్తి విద్య కళాశాలలో సోమవారం చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి కోఆర్డినేటర్ కవిత, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డేగల కృష్ణయ్యలు మహిళా వివక్ష, మహిళా సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వలీ, మల్లికార్జున్, మోహన్, రాము, రాఘవేందర్ ఉన్నారు.

ఇండ్ల స్థలాలు చూపించాలి

అమరచింత, డిసెంబర్ 9 : పట్టణ శివారులోని దుంపాయికుంటలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాలు చూపించాలని సీపీఎం మండల నాయకులు గోపి, వెంకటేశ్, అజయ్ కోరారు. సోమవారం వారు దుంపాయికుంటలోని గుడిసె వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1997లో సర్వే నెంబర్ 586,587లో మూడు వందల మంది పేదలకు పట్టాలు ఇచ్చినా నేటికీ వారికి హద్దులు చూపకపోవడంతో వారు అక్కడే గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

గద్వాలలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

గద్వాల, డిసెంబర్ 9 : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 42మంది బాధితులు తమ సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి రాగా వారి నుంచి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

అయిజ, డిసెంబర్ 9 : మున్సిపాలిటీలోని 5,6,8 వార్డుల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేయడం తోపాటు విద్యుత్ దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావును అయిజ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీరాములు, అంజనేయులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 9 : ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యంలో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా జిల్లాకు సంబంధించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

పోలీస్ ప్రజావాణికి 16 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 9 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 16 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భూ ఫిర్యాదులు 8, పరస్పర గొడవల ఫిర్యాదులు 4, భార్యాభర్తల ఫిర్యాదులు 4 మొత్తం 16 ఫిర్యాదులు అందాయని ఎస్పీ చెప్పారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

గద్వాల రూరల్, డిసెంబర్ 9 : ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద కోరారు. ఈ మేరకు ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రాణి, లక్ష్మి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

పాన్‌గల్, డిసెంబర్ 9 : మండలంలోని కేతేపల్లిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరారు. గత నాలుగు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడడంతో తేమశాతం 17శాతం కంటే ఎక్కువగా ఉందని, కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనడం లేదని ఆరోపిస్తున్నారు. వర్షం వల్ల ధాన్యం ఎండడం లేదని, పండుల నుంచి ధాన్యానికి రక్షణకు భారమైందని వాపోతున్నారు.

అలంపూర్ ఆదాయం @ రూ.1.06 కోట్లు

అలంపుర్ చౌరస్తా, డిసెంబర్ 9 : ఐదో శక్తి పీఠమైన అలంపూర్ జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మదనేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించినట్లు తెలిపారు. 150 రోజులకు గానూ జోగుళాంబ హుండీ ద్వారా రూ.87,02,578, బాల బ్రహ్మేశ్వర స్వామి హుండీ ద్వారా రూ.18,63,642 వచ్చాయని అలాగే అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ.38,216 ఆదాయం వచ్చిందన్నారు. మొత్తం ఆదాయం రూ.1,06,04,436 వచ్చినట్లు తెలిపారు. అలాగే విదేశీ యూఎస్ డాలర్ 17, ఆస్ట్రేయయా కరెన్సీ 5, స్వీడన్ కరెన్సీ 1000, మిశ్రమబంగారు 61గ్రాములు, మిశ్రమ వెండి 513 గ్రాములు వచ్చిందని అధికారులు తెలిపారు.

రాములోరి విగ్రహ ప్రతిష్ఠాపన

మల్దకల్, డిసెంబర్ 9 : ఆదిశిలా క్షేత్రంలో స్వయంభుగా వెలిసిన లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం రాములవారితోపాటు సీతాదేవీ, లక్ష్మణుడు, మాధ్వాచారి, భీమసేన విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం మంత్రాలయ పూర్వ పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థ స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, దీరేంద్రదాస్, నందిన్నే ప్రకాశ్ రావు, మధుసూదనచారి, రమేశ్‌చారి, రవిచారి, గడ్డ క్రిష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాబురావు, సీతారామిరెడ్డి, వెంకోబరావు, చంద్రశేఖర్‌రావు, నరేందర్ భక్తులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలి

మదనాపురం, డిసెంబర్ 9 : చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న, సీడీసీ మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట తాసీల్దార్ కార్యాలయం నుంచి వనపర్తి కలెక్టరేట్‌కు చెరుకు రైతులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యలపై కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని చెరుకు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఔదార్యం

అయిజ, డిసెంబర్ 9 : పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామి సమీపంలోని పెద్దవాగుపై ఉన్న కల్వర్టుతోపాటు రోడ్డు వానకాలంలో వరదలకు గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన విషయం తెలుసుకున్న అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహులు సొంత ఖర్చులతో మట్టిని తరలించి గుంతలు పూడ్